ఓటరుగా నమోదు చేసుకోవాలి

మెదక్ అర్బన్, డిసెంబర్ 23 : 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా పేర్లు నమోదు చేయాలని కలెక్టర్ రాజర్షి షా సూచించారు. లోక్‌సభ ఎన్నికల కసరత్తులో భాగంగా కలెక్టరేట్‌లో స్పెషల్ సమ్మరీ రివిజన్-2024పై శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పక్కాగా స్పెషల్ సమ్మరీ రివిజన్ అమలు చేయాలన్నారు. జనవరి 1వ తేదీ నాటికి 18 ఏండ్లు నిండినవారిని ఓటరుగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. జనవరి 5న ఓటరు నమోదు, 6న ముసాయిదా ఓటరు జాబితా విడుదల, 22 వరకు అభ్యంతరాల స్వీకరణ, ఫిబ్రవరి 2వ తేదీలోగా ఫిర్యాదుల పరిష్కారం, ఫిబ్రవరి 8న తుది జాబితా వెలువరించాలన్నారు. ఓటరు నమోదుకు బీఎల్వో లేదా తహసీల్ కార్యాలయంలో లేదా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. సమీక్షలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, రమేశ్, ఆర్డీవోలు రాజేశ్వర్, శ్రీనివాస్, జయచంద్ర, తహసీల్దార్లు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులపై సోషల్ ఆడిట్

■ చిలిపిచెడ్, డిసెంబర్ 23 : మండలంలోని ఆయా గ్రామాల్లో ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఏపీవో శ్యామ్‌కుమార్, ఎస్ఆర్‌పీ శ్రీకాంత్ తెలిపారు. శనివారం చిలిపిచెడ్(శీలంపల్లి) రైతు వేదికలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ టీఏలు, డీఏలతో సామాజిక తనిఖీ నిర్వహించారు. 2022 ఏప్రిల్ 1 నుంచి 2023 మార్చి 31వ తేదీ వరకు చేపట్టిన పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించారు.

విద్యుత్ వినియోగదారుల సదస్సు

■ కొల్చారం, డిసెంబర్ 23 : మండలకేంద్రంలోని సబ్‌స్టేషన్‌లో శనివారం విద్యుత్ వినియోగదారుల సదస్సు ఏఈ హైమద్‌అలీ అధ్యక్షతన జరిగింది. వినియోగదారులు ఆదివారం, సోమవారం కూడా సమస్యలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు ఇవ్వాలని నర్సాపూర్ సబ్ డివిజన్ విద్యుత్ ఏడీ భాస్కర్‌రెడ్డి సూచించారు.

పాస్టర్లకు నిత్యావసరాలు పంపిణీ

■ మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 23 : 'గ్రోస్' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం పాపన్నపేట, చిన్న శంకరంపేట, రామాయంపేట, నిజాంపేట మండలాల్లోని 128 పాస్టర్లకు క్రిస్మస్ పురస్కరించుకొని నిత్యావసరాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకుడు జాయ్‌ముర్రే, ప్రతినిధి ఆనంద్ సింగ్, పాస్టర్లు సంజీవ్, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

'పబి'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

■ పాపన్నపేట, డిసెంబర్ 23 : పదో తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రతి ఉపాధ్యాయుడు చొరవ చూపాలని ఎంఈవో నీలకంఠం సూచించారు. శనివారం పాపన్నపేట, యూసుఫ్‌పేట పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. పదో తరగతి విద్యార్థులను గ్రూపుల వారీగా విభజించి ప్రగతి లక్ష్యాలను సాధించాలన్నా రు. హాజరుశాతం పెంచాలని, పాఠశాలకు రాని విద్యార్థులకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎంలు మహేశ్వర్, మాలతిదేవి ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభం

■ తూప్రాన్, డిసెంబర్ 23 : పట్టణంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల వద్ద అంగన్‌వాడీ కేంద్రాన్ని శనివారం మున్సిపల్ చైర్మన్ రాఘవేందర్‌గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో సీడీపీవో హేమభార్గవి, సూపర్‌వైజర్ సునీత, అంగన్‌వాడీ టీచర్లు, కౌన్సిలర్లు రవీందర్‌గుప్తా, భగవాన్‌రెడ్డి, వెంకటేశ్, రాజు, నాయకులు రఘుపతి, లక్ష్మణ్, సత్యలింగం పాల్గొన్నారు.

వైభవంగా రేణుకాఎల్లమ్మ కల్యాణం

■ కొల్చారం, డిసెంబర్ 23 : మండలకేంద్రంలోని రేణుకాఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి మాధవానందస్వామి సమక్షంలో రేణుకాఎల్లమ్మ, జమదగ్ని కల్యాణాన్ని గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉత్సవాల్లో పురోహితులు శ్రీనివాస్‌శర్మ, కృష్ణశర్మ, గౌడ సంఘం నేతలు రామకృష్ణాగౌడ్, హేమలత, యాదమ్మ, అశోక్‌గౌడ్, లక్ష్మి, విజయ, లక్ష్మీనారాయణగౌడ్, వెంకట్‌గౌడ్ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి

■ మెదక్ రూరల్ ,డిసెంబర్23 : కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. మాగ్దూంపూర్ గ్రామానికి చెందిన భార్యాభర్తలు జక్కుల యాదమ్మ, యాదయ్య రోడ్డు ప్రమాదం లో మృతిచెందారు. ఇద్దరికీ బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండడంతో ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన రూ. 4 లక్షల చెక్కును శనివారం వారి ఇంటికి వెళ్లి కూతురు, కొడుకుకు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు లావణ్యారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఆంజాగౌడ్, సర్పంచ్ కళావతి, ఉపసర్పంచ్ రజనీకాంత్, మున్సిపాల్ చైర్మన్ చంద్రపాల్, వైస్‌చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, నాయకులు జయరాంరెడ్డి, రాములు, అరవింద్, గిరిధర్‌గౌడ్, జయరాంరెడ్డి, కిష్టయ్య, హనుమంత్‌రెడ్డి ఉన్నారు.

మెదక్ పట్టణంలోని కోదండ రామాలయంలో ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటున్న భక్తులు

పల్లకీ సేవలో మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి దంపతులు



వేంకటేశ్వరాలయంలో ఉత్సవమూర్తులు

భక్తిశ్రద్ధలతో 'ముక్కోటి'

■ ఆలయాల్లో ముక్కోటి వైకుంఠ ఏకాదశి
■ మెదక్ పట్టణంలో ఘనంగా ఉత్సవాలు
■ హాజరైన ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి దంపతులు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి
■ జిల్లావ్యాప్తంగా ఆలయాల్లో పూజలు

మెదక్ మున్సిపాలిటీ/ మెదక్ రూరల్/ పెద్దశంకరంపేట/ అల్లాదుర్గం/ రామాయంపేట/ నిజాంపేట/ చేగుంట/ నర్సాపూర్/ కొల్చారం/ వెల్దుర్తి, జనవరి 23 : క్షీరసాగర మథనం జరిగి అమృతం, విషం వెలువడిన రోజు ఏకాదశి. ఏకాదశి రోజున వైకుంఠ ద్వారం తెరుచుకొని ఉంటుందని.. శ్రీహరిని దర్శించుకోవడానికి ముక్కోటి దేవతలు దర్శనానికి వెళ్లిన రోజు. వైకుంఠ ఏకాదశి రోజు ఉత్తర ద్వారంగా శ్రీహరిని దర్శించుకుంటే భక్తుల కోర్కెలు నెరవేరుతాయని శాస్త్రోక్తి. ముక్కోటి వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని మెదక్ జిల్లాలోని వైష్ణవ, ఇతర ఆలయాల్లో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్తర ద్వారం నుంచి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాలు పుష్పాలంకరణతో కొత్త శోభను సంతరించుకున్నాయి. జిల్లా కేంద్రంలోని కోదండ రామాలయం, వేంకటేశ్వర ఆలయంలో ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి దర్శనం చేసుకున్నారు. ముఖ్యంగా మహిళలు ఉత్తర దర్శనానికి బారులు తీరారు. ఉత్తర దర్శనం అనంతరం ఆలయాల్లో స్వామివారికి పల్లకీసేవ నిర్వహించి, ప్రత్యేక పూజలు, పుష్పార్చన చేశారు. ఆయా పూజా కార్యాక్రమాల్లో ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి దంపతులు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి తోపాటుజడ్పీ వైస్ చైర్‌పర్సన్ లావణ్యారెడ్డి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ దంపతులు, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ దంపతులు, మాజీ వైస్ చైర్మన్ అశోక్ దంపతులు, కౌన్సిలర్లతోపాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పేరురూ గరుఢగంగ సరస్వతీ ఆలయంలో పూజలు నిర్వహించారు. పెద్దశంకరంపేటలోని వేంకటేశ్వర, వేణుగోపాల, విఠలేశ్వర, రామాలయాల్లో ఉత్తర దర్శనాలు చేపట్టారు. అల్లాదుర్గం, రామాయంపేట, నిజాంపేట, చేగుంట, నర్సాపూర్, కొల్చారం, వెల్దుర్తి మండలాల్లోని ఆలయాల్లో భక్తులు, ప్రజాప్రతినిధులు భక్తిశ్రద్ధలతో ఏకాదశి వేడుకలు నిర్వహించారు.

కొల్చారంలోని తిరుమలయ్య గుట్టపై భక్తులు

చేగుంటలో అయోధ్య రాముడి అక్షింతల ఊరేగింపు

చేగుంటలోని వేంకటేశ్వరాలయంలో..

నిజాంపేట : చల్మెడలోని తిరుమలనాథస్వామి ఆలయంలో..

వెల్దుర్తి : హస్తాల్‌పూర్ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో..

రామాయంపేటలోని వేంకటేశ్వరాలయంలో..

లోక్ అదాలత్‌లో బాధితులకు నష్టపరిహారం

బాధితులకు నష్టపరిహారం అందజేస్తున్న జడ్జి లక్ష్మీశారద

మెదక్ అర్బన్, డిసెంబర్ 23 : రాజీ పడే కేసుల్లో కక్షిదారులు రాజీ మార్గంలో సమస్యలను పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీశారద అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్‌అదాలత్‌లో రాజీ కుదుర్చుకుంటే కక్షిదారులకు న్యాయం జరుగుతుందన్నారు. యాక్సిడెంట్ కేసులో రూ.9.50 లక్షల నష్టపరిహారాన్ని బాధితులకు అందజేశారు. లోక్ అదాలత్‌లో బెంచ్ మెంబర్ కరుణాకర్, న్యాయవాదులు బాలయ్య, జీవన్‌రావు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటిన మెదక్ జిల్లా

మెదక్ జిల్లా క్రీడాకారులకు ట్రోఫీ అందజేస్తున్న కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి

మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 23 : రాష్ట్రస్థాయి క్రాస్‌కంట్రీ పోటీల్లో మెదక్ జిల్లా క్రీడాకారులు టీమ్ చాంపియన్‌షిప్ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచారు. శనివారం కామారెడ్డిలో 9వ స్టేట్ క్రాస్ కంట్రీ చాంపియన్‌షిప్ పోటీలు జరిగాయి. అండర్-20లో 8, 6 కిలోమీటర్ల పరుగు పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచారు. కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి ట్రోఫీ అందజేశారు. క్రీడాకారులను జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరమణ, మధుసూదన్‌రావు అభినందించారు.